## పేకాటరాయుళ్ల అరెస్ట్

జూలూరుపాడు, అక్టోబర్ 31 : మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన ఏడుగురు పేకాటరాయుళ్లను స్థానిక పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకర్ల శివారు తోటలో పేకాట ఆడుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై పురుషోత్తం తన సిబ్బందితో కలిసి దాడిచేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2,600, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## ఇసుక లారీ సీజ్

పాల్వంచ రూరల్, అక్టోబర్ 31 : అక్రమంగా రవాణ అవుతున్న ఇసుక లారీని రెవెన్యూ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. తహసీల్దార్ నాగరాజు ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు కేశవాపురం వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈక్రమంలో బూర్గంపాడు నుంచి టేకులపల్లికి ఇసుక లోడుతో వెళ్తున్న లారీని ఆర్ఐలు హతియా, రవికుమార్ సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.




# ఓటింగ్‌శాతం పెరిగేలా అవగాహన కల్పించాలి

### కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 31 : ఓటింగ్ శాతం పెంచేందుకు ఓటరు అవగాహన కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహణపై రెవెన్యూ, డీఆర్‌డీవో, విద్యా, పంచాయతీ, ఇంటర్మీడియట్ తదితరశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో 166 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ తక్కువగా జరిగినట్లు గుర్తించామని, వాటిలో ఓటింగ్‌శాతం పెంచేందుకు కళాజాత నిర్వహించాలని డీపీఆర్‌వోను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన, అవినీతి కార్యకలాపాలు, ఓటర్లను ప్రలోభపెట్టే ఎటువంటి చర్యలనైనా సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ యాప్‌లో కేవలం 100 నిమిషాల్లో ఫిర్యాదుదారుడికి పరిష్కారం అందిస్తామన్నారు. సమావేశంలో డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, స్వీప్ నోడల్ అధికారి త్రినాథ్ బాబు, డీపీవో రమాకాంత్, డీఈవో వెంకటేశ్వరచారి, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

### సమస్యాత్మక నియోజకవర్గాల్లో సాయంత్రం 4 వరకే పోలింగ్

జిల్లాలో సమస్యాత్మక నియోజకవర్గాలైన పినపాక, ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలంలో ఉదయం 7 నుంచి సాయంత్రం 4గంటల వరకు మాత్రమే పోలింగ్ జరుగుతుందని కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. గంట ముందే పోలింగ్ ముగియనుండడంతో ఓటర్లకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఓటింగ్‌శాతం పెంచే విధంగా గ్రామ, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.


హాజరైన అధికారులు

# సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి

### జయంతి వేడుకల్లో వక్తలు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 31 : స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి కృషిచేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ఏక్తా దివస్ కార్యక్రమంలో పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హైదరాబాద్, జునాగడ్ లాంటి సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, డీపీవో రమాకాంత్, డీఎం సివిల్‌సప్లై త్రినాథ్ బాబు, డీఈవో వెంకటేశ్వరచారి, ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, డీఎస్‌వో రుక్మిణిదేవి పాల్గొన్నారు.

**చాతకొండ బెటాలియన్‌లో..**

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 31 : మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో అదనపు కమాండెంట్ అంజయ్య ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి మొదటి హోం మినిస్టర్‌గా, స్వాతంత్ర్యం అనంతరం హైదరాబాద్ జునాగడ్ వంటి సంస్థానాలు దేశంలో విలీనం కావడానికి కృషిచేసిన వ్యక్తిగా, కులం, మతం, ప్రాంతం భేదాలు లేకుండా భారతీయులు అందరూ ఒక్కటే అని చాటిచెప్పిన మహనీయుడు వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఏవో వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమాండెంట్‌లు బి.సీతారాం, వీరన్న, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

**కేటీపీఎస్ 5,6 దశల్లో..**

పాల్వంచ, అక్టోబర్ 31 : పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తాదివస్ నిర్వహించారు. 5వ దశ ఎంసీఆర్ హాల్‌లో సీఈ ఎం.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో కార్మికులు, ఇంజినీర్లు పనిచేసి సంస్థకు, రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం ఇంజినీర్లు, కార్మికులు, ఆర్టిజన్లతో ఏక్తా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఈలు వెంకటేశ్వర్లు, టి.సత్యనారాయణ, జీవీ ధర్మారావు, కృష్ణ, డీవై సీసీఏ రామారావు, ఎస్‌పీఎఫ్ ఆర్ఐ రత్నారావు, వెల్ఫేర్ ఏడీఈ భాగం రాధాకృష్ణ, వివిధ సంఘాలు, అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

**హెడ్డాఫీస్‌లో..**

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 31 : సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, ఎన్‌వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని అధికారులు, ఉద్యోగులతో ఐక్య ప్రతిజ్ఞ చేయించారు. పీవో టి.శ్రీనివాసరావు, జీఎంలు జక్కం రమేశ్, బసవయ్య పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో...**

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 31 : కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రఘు పాల్గొని పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బందితో రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ మేనేజర్, టీపీవో, మున్సిపల్ ఏఈ, సిబ్బంది పాల్గొన్నారు.

**జడ్పీ కార్యాలయంలో...**

చుంచుపల్లి, అక్టోబర్ 31 : జడ్పీ కార్యాలయంలో సీఈవో విద్యాలత పాల్గొని పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది జాతీయ సమైక్యతాదినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.


నివాళి అర్పిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల


పటేల్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అదనపు కమాండెంట్ అంజయ్య


ప్రతిజ్ఞ చేస్తున్న సీఈ, ఎస్ఈలు



ఐక్యత ప్రతిజ్ఞ చేస్తున్న సింగరేణి డైరెక్టర్లు, అధికారులు


నివాళులర్పిస్తున్న జడ్పీ సీఈవో, అధికారులు, సిబ్బంది

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

**PLOT FOR SALE**

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616